# స్టేట్ ఆఫ్ యు. పి. మరియు ఇతరులు.

# వర్సెస్

# అజయ్ కుమార్

# ఫిబ్రవరి 17, 1997

# [కె. రామస్వామి మరియు జి. టి. నానావతి న్యాయమూర్తులు.]

సర్వీసు చట్టం :

దినసరి కూలీ – క్రమబద్ధీకరణ – నిర్ణయించినది, ఒక పదవి ఉండాలి మరియు ఆ పదవికి ఒక వ్యక్తిని నియమించడానికి పరిపాలనా సూచనలు లేదా చట్టబద్ధమైన నియమాలు అమలులో ఉండాలి – దినసరి వేతన నియామకము అనేది ఎటువంటి పదవి ఉండక మరియు పని ఉన్నంత కాలం కొనసాగే ఆకస్మిక స్థాపనకు సంబంధించి ఉంటుంది – ఉద్యోగానికి ఖాళీ ఏర్పడినప్పుడు , దినసరి వేతన సర్వీసును క్రమబద్ధీకరించాలని , అప్పటి వరకు అతన్ని కొనసాగించాలని యజమానిని ఆదేశించడంలో హైకోర్టు డివిజన్ బెంచ్ తప్పు చేసింది.

సివిల్ అప్పిలెట్ న్యాయాధికార పరిధి : సివిల్ అప్పీల్ నెం. 1568/1997.

ఎస్. ఎ. నెం. 302/1995 లో అలహాబాద్ ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వుల నుండి అప్పీలు.

అప్పీలుదారుల తరపున, అరవింద్ కెఆర్. శుక్లా మరియు ఎం. సి. ధింగ్రా.

ప్రతివాది తరపున శ్రీమతి ఎన్. అన్నపూరణి.

కోర్టు ఈ క్రింది ఉత్తర్వులు వెలువరించింది,

అనుమతి మంజూరు చేయబడింది. మేము ఇరువైపులా గౌరవ న్యాయవాదుల వాదనలు విన్నాము.

ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీల్ అలహాబాద్ ఉన్నత న్యాయస్థానం డివిజన్ బెంచ్ తీర్పు నుండి ఉద్భవించింది, ఇది నవంబర్ 9, 1995న ప్రత్యేక అప్పీల్ నెం. 302/95 లో చేయబడింది.

ప్రతివాది అంగీకరించబడిన స్థానం ఏమిటంటే , ప్రతివాది ఫిబ్రవరి 14, 1985 న దినసరి వేతన ప్రాతిపదికన నర్సింగ్ ఆర్డరీ అనే నాలుగో తరగతి ఉద్యోగిగా వైద్య కళాశాలలో వైద్య సూపరింటెండెంట్ ద్వారా నియమించబడ్డాడు. ప్రతివాది తన క్రమబద్ధీకరణ కోసం హైకోర్టులో రిట్ పిటిషన్ ను దాఖలు చేసినప్పుడు , ప్రతివాది తాను దినసరి వేతనంగా అందించిన సేవ ఆధారంగా , క్రమబద్ధీకరించగల ఏ చట్టబద్ధమైన నియమాన్ని కోర్టు దృష్టికి తీసుకురాలేదని గౌరవ (సింగల్ జడ్జి) ఏకైక న్యాయమూర్తి ఎత్తి చూపారు. సూపరింటెండెంట్ ఎంచుకున్న నియామక విధానం కూడా సరైనది కాదు , ఎందుకంటే అతను దరఖాస్తులను పిలవలేదు. డివిజన్ బెంచ్ గౌరవ సింగిల్ జడ్జి నిర్ణయాన్ని తిప్పికొట్టింది మరియు ఆదేశాలను ఇచ్చింది. ఒక పదవి ఉండాలి మరియు ఆ పదవికి ఒక వ్యక్తిని నియమించడానికి పరిపాలనా సూచనలు లేదా చట్టబద్ధమైన నియమాలు అమలులో ఉండాలి అనేది ఇప్పుడు స్థిరపడిన చట్టపరమైన స్థితి. దినసరి వేతన నియామకం అనేది ఏ పదవి ఉండని మరియు పని ఉన్నంత కాలం కొనసాగే ఆకస్మిక స్థాపనకు సంబంధించి ఉంటుంది. ఈ పరిస్థితులలో, ఖాళీ ఏర్పడినప్పుడు ఆ పదవికి ప్రతివాది సర్వీసును క్రమబద్ధీకరించాలని మరియు అప్పటి వరకు అతన్ని కొనసాగించాలని అప్పీలుదారుని ఆదేశించడంలో డివిజన్ బెంచ్ స్పష్టంగా పొరపాటు చేసింది. పైన పేర్కొన్న వాస్తవాల నేపథ్యంలో నిర్దేశించడం, స్పష్టంగా, చట్టవిరుద్ధం.

తదనుగుణంగా అప్పీల్ అనుమతించబడుతుంది. గౌరవ సింగిల్ జడ్జి యొక్క ఉత్తర్వులు సమర్థించబడింది మరియు డివిజన్ బెంచ్ యొక్క ఉత్తర్వులు రద్దు చేయబడింది. ఖర్చులు లేవు.

అప్పీల్ అనుమతించబడింది.